

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

05 అక్టోబర్ 2025 పేజీలు : 08

## యాంత్రీకరణను అమలు చేస్తేనే లాభాలు

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

వ్యవసాయంలో యాంత్రీకరణను పూర్తిస్థాయిలో అమలు చేస్తేనే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. శనివారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో రైతులు, వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లుతో వ్యవసాయ యాంత్రీకరణ గురించి జరిగిన వర్క్‌షాప్‌లో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు.


వ్యవసాయాన్ని సుస్థిరమైన ఆదాయ వనరుగా -మిగతా 2లో





## కూటమి ప్రభుత్వం కార్మికుల పక్షపాతి

- ఆటో డ్రైవర్ల సేవలో పథకంతో ఆటో కార్మికులకు లబ్ధి
- మంత్రి నారాయణ ఆదేశాల మేరకు భారీ ఆటో ర్యాలీ
- డ్రైవర్ల సేవలో పథకం లాంఛనంగా ప్రారంభించిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు జమ
- రాష్ట్రం మొత్తం మీద 2.90 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.435 కోట్లు అకౌంట్లలో జమ
- నెల్లూరు జిల్లాలో 17,406 మంది ఆటో డ్రైవర్లకు రూ.26 కోట్లు నేరుగా ఖాతాలో జమ





**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగరం పసుపుమయమైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆటో డ్రైవర్ల సేవలో పథకంలో భాగంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో నెల్లూరు నగరంలో టిడిపి శ్రేణులు శనివారం భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. మినీ బైపాస్ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నుంచి స్టోన్ హౌస్ పేట వరకు జరిగిన భారీ ఆటో ర్యాలీలో నినాదాలు హోరెత్తాయి. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, నెల్లూరు నగరంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చేస్తున్న సేవలను ఆటో కార్మికులు కొనియాడారు. అనంతరం నెల్లూరులోని స్టోన్ హౌస్ పేట, లక్ష్మీపురంలోని ఎస్‌బిఎస్ కళ్యాణ మండపంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ మేనిఫెస్టోలో -మిగతా 2లో

## నిరంతరం ఆటోడ్రైవర్లకు అండగా ఉన్నా

- మొత్తం 3479 మందికి 5.22 కోట్ల జమ
- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి





**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

అధికారంలో ఉన్నా.. లేకున్నా.. ఆటో డ్రైవర్ల సమస్యల పట్ల ఎప్పుడు అండగా ఉంటూ వారి పక్షాన నిరంతరం మాట్లాడామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో నెల్లూరు రూరల్‌కు సంబంధించి మొత్తం -మిగతా 2లో

## ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు

### సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :**



రాష్ట్రంలో ఆటోడ్రైవర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తుందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం ముత్తుకూరులో ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. నియోజకవర్గస్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించింది. పార్టీ అధ్యక్షుడు నీలం మల్లికార్జునయాదవ్ ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షుడిగా వ్యవహరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం 435 కోట్లు ఖర్చు పెట్టినట్లు ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలిపారు. అర్హతను బట్టి ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 15 వేల రూపాయలు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి ఉందన్నారు.

గత వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో -మిగతా 2లో



## కారుణ్య నియామకాల ద్వారా నలుగురికి పోస్టింగ్‌లు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

కారుణ్య నియామాల ద్వారా నలుగురికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఉద్యోగ అవకాశాలు కల్పించారు. వివిధ కారణాలతో విధి నిర్వహణలో మృతిచెందిన ప్రభుత్వ ఉద్యోగుల వారసులకు వారి అర్హతల మేరకు ఉద్యోగాలు కల్పిస్తూ కలెక్టర్ ఉత్తర్వులను అందించారు. ఈ మేరకు శనివారం కలెక్టర్ చాంబర్‌లో అభ్యర్థులకు నియామక పత్రాలను అందించారు. టి.శ్రీపూజను రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా, -మిగతా 2లో

## వేదగిరి లక్ష్మీనరసింహస్వామికి
# చిన్న గరుడ సేవ, గిరిప్రదక్షిణ ఉత్సవం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం దేవరపాలెం గ్రామం వేదగిరి క్షేత్రం నరసింహకొండపై వేంచేసియున్న వేదగిరి లక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానంలో పెరటాశి మాసం తిరుమల శనివారం సందర్భంగా శనివారం సాయంత్రం 6 గంటలకు వేదగిరి లక్ష్మీనరసింహ స్వామివారికి చిన్న గరుడ సేవ గిరిప్రదక్షిణ ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఉభయకర్తలుగా నెల్లూరులోని శివమ్ ఇంటర్నేషనల్ హోటల్ అధినేత లయన్ యడ్లపల్లి శ్రీనివాసరావు (సురేష్) - అమృతవల్లి దంపతులచే, దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించు చిన్న గరుడ సేవ ఉత్సవానికి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకొని గిరి ప్రదక్షిణలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి వేమూరి గోపి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నిరంతరం ఆటోడ్రైవర్లకు అండగా ఉన్నా

(మొదటి పేజీ తరువాయి)

3,479 మందికి ఆటో డ్రైవర్ల సేవల పథకంలో 5.22 కోట్లను లబ్ధిదారుల ఖాతాలో జమ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నత చదువులు చదివి ఆటోలు నడుపుతూ జీవనం సాగించే అనేక మంది ఉన్నారన్నారు. ఆటో డ్రైవర్ల రోజువారి సంపాదన అంతంత మాత్రమేనని అందుకని కేసులు కూడా రాయవద్దని సూచించామన్నారు. ఏపీలో అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ ముందుకు తీసుకెళ్తున్నారని సీఎం చంద్రబాబుని ప్రశంసించారు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఎన్నికల హామీలను కూడా ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ.. ఆంధ్రప్రదేశ్‌కి అమరావతి రాజధాని అద్భుతంగా నిర్మిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ దశ, దిశ.. మార్చే పోలవరాన్ని పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. తాజాగా ఆటో డ్రైవర్లకు కూడా అండగా నిలుస్తూ భరోసా కల్పించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ ఆర్డీవో నాగసంతోషి పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సంక్షేమానికి
## ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

కేవలం 10 వేల రూపాయలు మాత్రమే ఇచ్చారని ఎమ్మెల్యే సోమిరెడ్డి గుర్తు చేశారు. తమ ప్రభుత్వంలో అమరావతి రాజధాని నిర్మాణం వేగవంతంగా జరుగుతుందని, అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు కూడా పూర్తి అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జెడ్ శివప్రసాద్, సురేంద్ర, కొత్తపల్లి రమేష్ కుమార్, తిరుపతి పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పెడకాల కాంతారావు, పట్టణ అధ్యక్షులు పోలీస్ గర్ పట్టణ అధ్యక్షులు బోలి గర్ల శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, బీసీ నాయకులు రాగాల శివకృష్ణ, మత్స్యకార సంఘం నాయకులు వావిల జనార్ధన్, కృష్ణపట్నం ఆలయాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల ద్వారా
## నలుగురికి పోస్టింగ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

డి.చక్రవర్తిని ట్రెజరీలో జూనియర్ అసిస్టెంట్‌గా, ఎ.నాగ శివతేజను పంచాయతీరాజ్ శాఖలో గ్రేడ్-2 ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా, కె.జ్యోతిని బీసీ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌లో కామాటిగా నియమిస్తూ కలెక్టర్ కారుణ్య నియామక ఉత్తర్వులను అందించారు. ఉద్యోగాలు పొందిన వారందరూ విధుల పట్ల అంకితభావంతో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

## యాంత్రీకరణను అమలు చేస్తేనే లాభాలు

(మొదటి పేజీ తరువాయి)

మార్చేందుకు యాంత్రికరణ ఆవశ్యకమన్నారు. దీని ద్వారా పెట్టుబడి ఖర్చు తగ్గి, ఉత్పాదకత పెరిగి వ్యవసాయం లాభసాటిగా మారుతుందన్నారు. విత్తనాలు, ఎరువులు, టైం, కూలి ఖర్చులు అన్నింటిలో యాంత్రికరణ ద్వారా మిగులు ఉంటుందన్నారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రదర్శించిన 60 రకాల యంత్రాలలో రైతులకు ముఖ్యంగా అవసరమయ్యే వాటిని వ్యవసాయ అధికారులు గుర్తించాలన్నారు. వివిధ మండలాలలో వివిధ రకాల పంటలకు వివిధ రకాల యంత్రాలు అవసరమవుతాయన్నారు. త్వరలోనే నియోజకవర్గ, మండల, గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి యంత్ర పరికర అవసరాలను గుర్తించాలన్నారు. రైతులకు వ్యవసాయ యంత్రాలను అందించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. రైతులు, బ్యాంకర్లు మధ్య ప్రభుత్వం వారధిగా ఉంటుందన్నారు. ఇప్పటికే వివిధ రకాల యంత్రాలను ఉపయోగిస్తున్న రైతుల ద్వారా వారి అనుభవాలను తెలుసుకున్నారు. చివరిలో వరి పంటలో యూరియా వినియోగం గురించి ప్రత్యేకంగా తయారుచేసిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవతి, జిల్లా మత్స్యశాఖ అధికారి శాంతి, జిల్లా హార్టికల్చర్ అధికారి సుబ్బారెడ్డి, ఏపీఎంఐపీ పిడి సత్యనారాయణ, ఆత్మ పిడి మురళి, బ్యాంకుల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం కార్మికుల పక్షపాతి



(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన హామీల మేరకు అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతున్నదని తెలిపారు. పదిలక్షల కోట్ల రూపాయలకు వడ్డీలతోపాటు అసలు చెల్లిస్తూ పథకాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర మొత్తం మీద మూడు లక్షల 12 వేల దరఖాస్తులు రాగా స్క్రూట్నీ అనంతరం 2 లక్షల 91 వేల మందిని అర్హులుగా ప్రకటించి వారికి 15 వేల వంతున ఒకేసారి 435 కోట్ల రూపాయలను నేరుగా వారి ఖాతాలలోకి జమ చేయడం జరిగిందన్నారు. నెల్లూరు జిల్లాలో 17,406 మంది డ్రైవర్లకు గాను 26 కోట్ల రూపాయలను జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నెల్లూరు అర్బన్‌లో 1821 మంది లబ్ధిదారులకు 2.7 కోట్ల రూపాయలను జమ చేశామని, అదేవిధంగా నెల్లూరు రూరల్‌లో 3441 మంది, కందుకూరు నియోజకవర్గం సంబంధించి 1004 మందికి, కావలి నియోజకవర్గం సంబంధించి 1888 మందికి, ఆత్మకూరు నియోజకవర్గం సంబంధించి 1636 మందికి, కొవ్వూరు నియోజకవర్గం సంబంధించి 2585 మందికి, అదేవిధంగా సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి 2651 మందికి, ఉదయగిరి నియోజకవర్గం సంబంధించి 1406 మందికి, వెంకటగిరి నియోజకవర్గంలోని మూడు మండలాలకు సంబంధించి 974 మందికి వెరసి 17,406 మందికి నగదు జమ చేయడం జరిగిందన్నారు. వీరిలో మైనారిటీస్ కార్పొరేషన్ ద్వారా 402 మందికి, వైశ్య కార్పొరేషన్ ద్వారా ఇద్దరికీ, బీసీఏ కార్పొరేషన్ ద్వారా 2946, బిసి బి కార్పొరేషన్ ద్వారా:1921 మందికి, బీసీసీ కార్పొరేషన్ ద్వారా పదిమందికి, బి సి డి కార్పొరేషన్ ద్వారా 1755 మందికి బీసీఈ కార్పొరేషన్ ద్వారా 2045 మందికి బ్రాహ్మిన్ కార్పొరేషన్ ద్వారా 24 మందికి, ఈ బీసీ కార్పొరేషన్ ద్వారా 340 మందికి, కమ్మ కార్పొరేషన్ ద్వారా 327 మందికి, కాపు కార్పొరేషన్ ద్వారా 957 మందికి, క్షత్రియ కార్పొరేషన్ ద్వారా 14 మందికి, రెడ్డి కార్పొరేషన్ ద్వారా 744 మందికి, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 4804 కి ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 1014 మందికి మరియు ఇతరులకు 11 మందికి నగదు జమ చేయడం జరిగిందని వివరించారు. హామీ ఇచ్చిన విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంచడం జరిగిందని, తల్లికి వందనం, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ వంటి ప్రారంభించామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా చాలామంది మహిళలు సుదూర ప్రాంతాల నుండి ప్రయాణించి విజయవాడ కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు మరియు తిరుమల తిరుపతి దేవస్థానం బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు అన్నారు. మేనిఫెస్టోలోని అన్ని కార్యక్రమాలను నెరవేరుస్తున్నామని ఆయన తెలిపారు. జీఎస్టీ టాక్స్ తగ్గించడం ద్వారా ఆర్థిక స్తోమత పెరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరో మంచి పథకానికి శ్రీకారం చుట్టిందని దానికి సంబంధించి నేడు జిల్లా మొత్తం మీద 17406 మంది డ్రైవర్లకు 26.1 కోట్ల రూపాయలను నేరుగా వారి ఖాతాలోకి జమ చేయడం జరిగింది అన్నారు. అర్హత ఉన్న వాళ్ళందరికీ లబ్ధిచేకూరుతుందన్నారు .ఎవరైనా మిస్ అయి ఉంటే వారి కోసం సచివాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడంతో పాటు హెల్ప్ లైన్ కూడా అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత జిల్లాలోని 17,406 మందికి సంబంధించి 26.1 కోట్ల రూపాయలు భారీ చెక్కును, నెల్లూరు సిటీ కి సంబంధించి 1821 మందికి గాను రెండు కోట్ల 73 లక్షల భారీ చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చందర్ , టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, రాష్ట్ర వెర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాస్ ,బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, 9వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జి బాలాజీ, కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, సిటీ తెలుగు మహిళ అధ్యక్షురాలు కపిర రేవతి, డివిజన్ ప్రెసిడెంట్లు, డ్రైవర్ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**షేక్ బాషా** (54) జాకీర్ హుస్సేన్ నగర్ మాట్లాడుతూ.. తనకి ఇద్దరు పిల్లలని నెలకు 10 వేల రూపాయలు వంతెన కాలనీ ఆదాయంతో బతుకుతున్నామని వారు తెలిపారు. ఆటో రిపేర్లు వచ్చిన లేదా ఫిట్నెస్ సర్టిఫికెట్ కోసమేనా ఇబ్బందులు పడడం జరిగేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమ కష్టాలను గుర్తిం చి సంవత్సరానికి 15 వేల రూపాయలు అందజేయడం చాలా సహాయ పడుతుందని కొండంత సహాయం చేసినట్టుగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ అవకాశం కలిగించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.



**కె.రమేష్‌బాబు** (55), సెట్టిగుంట రోడ్డు మాట్లాడుతూ.. తాను 1985 నుంచి ఆటోను నడుపుతున్నానని ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపాడు. బాడుగులకు తగ్గడం వల్ల ఆదాయం తగ్గిందని నెలకు 12 వేల రూపాయలు దాకా వస్తున్నదని తెలిపాడు. వచ్చిన ఆదాయంలో రిపేర్లకి తలకు అవసరమయ్యే నిధులు కూర్చోవడం కష్టంగా ఉండేదని అటువంటి సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి 15 వేల రూపాయలు సంవత్సరానికి ఇవ్వడం చాలా సహకారిగా ఉందని తెలిపారు. ఫిట్నెస్ సర్టిఫికేట్ మొదలుకొని చిన్న చిన్న రిపేర్లు వరకు ఏం చేయాలంటే ఇబ్బందిగా ఉండేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సహాయం అరువలేనిదని అభిప్రాయపడ్డాడు.

# పోషణ మహెూత్సవాల్లో పాల్గొన్న మాజీ మేయర్ భాను శ్రీ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం 37వ డివిజన్ రాంనగర్ అంగన్వాడి సెంటర్‌లో నాలుగు సెంటర్లకు సంబంధించి శనివారం పోషణ మహెూత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గర్భవతులు, బాలింతలు, 0 నుంచి 6 సంవత్సరాల్లోపు పిల్లలకు పౌష్టికాహార లోపం లేకుండా అంగన్వాడీ కేంద్రాల ద్వారా మంచి పౌష్టికాహారాన్ని అందజేస్తుందని తెలిపారు. అంగన్ వాడీ కేంద్రాల ద్వారా కోడిగుడ్లతోపాటు పిండి ఇతర ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా అందిస్తున్నారు. చిన్నారులు సరైన పరువు ఉండేలా కేంద్రాల్లోని మంచి భోజనాన్ని కల్పిస్తున్నారని అంగన్వాడి కార్యకర్తలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ ఇన్‌చార్జ్ శ్రీనాథ్, మిద్దె శ్రీనాథ్, 38వ డివిజన్ కో క్లస్టర్ ఇంచార్జ్ విష్ణుప్రియ, అడపాల శ్రీనివాస్, ఎల్ఎన్ స్టాలిన్, గొల్ల సుదీర్, అంగన్వాడి సూపర్వైజర్ స్వరూప కార్యకర్తలు భగవతి, శ్రీలక్ష్మి, సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 5న మహా కార్తీక దీపోత్సవం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం స్వర్ణాల చెరువు సమీపంలోని గణేష్ ఘాట్ స్వర్ణ లింగేశ్వర స్వామి ఆలయం వద్ద కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని నవంబర్ ఐదవ తేదీ బుధవారం మహా కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు సింహపూరి కార్తీక దీపోత్సవ సమితి అధ్యక్షురాలు డాక్టర్ కె.వెన్నెల, ఉపాధ్యక్షురాలు కే.జయప్రదలు పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని స్థానిక ఎన్ఆర్ కళ్యాణమండపంలో కార్తీక దీపోత్సవ సమితి సమావేశాన్ని శనివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలగా కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్తీక దీపోత్సవం సందర్భంగా ఉదయం ఆరు గంటలకు గోపూజతో ప్రారంభించి తాత్కాలిక శివలింగానికి ప్రజలందరిచేత అభిషేకాలు, రుద్ర హెూమం, శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం, సాయంత్రం ఆకాశదీపోత్సవం గంగా హారతి, మహా కార్తీక దీపోత్సవం, ఆధ్యాత్మిక ప్రవచన, సంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. నెల్లూరు నగరంలోని వేలాదిమంది భక్తులు ఈ కార్తీక దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. అలాగే శ్రీ స్వర్ణ లింగేశ్వర స్వామి వారి వార్షికోత్సవం నవంబర్ 7వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకంఠం రమణయ్య, కోడూరు జయరామయ్య, ముక్కాల వ్యాస్ ప్రసాద్, ఏవిఆర్ మోహన్ రావు, రఘునాథరాజు, సి.జనార్దన్ రాజు, వి.హర్షవర్ధన్, కాకు మురళిరెడ్డి, గడ్డం విజయకుమార్, కార్తీక దీపోత్సవ కమిటీ సెక్రటరీ ప్రవీణ, పలు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆరోగ్య రక్షణే.. పోషణ లక్ష్యం : అంగన్వాడి కార్యకర్తలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఆరోగ్య రక్షనే పోషణ మాసం లక్ష్యమని జమ్మలపాలెం అంగన్వాడి కార్యకర్తలు పేర్కొన్నారు. శనివారం జలదంకి మండలంలోని జమ్మలపాలెం గ్రామంలోని అరుంధతి వాడ అంగనవాడి కేంద్రంలో పోషణ మాస ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం జమ్మలపాలెం అంగన్వాడీల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గర్భవతులను, బాలింతలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. గర్భంలో శిశు ఎదుగుదల నుంచి శిశు జన్మించేంతవరకు ఆ తర్వాత పెరుగుతున్న పిల్లలకు తగినంత పోషకాహారం అందిస్తే ఎంతో ఆరోగ్య పరంగా మేలు చేకూరుతుందన్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తవు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. చిన్నారులు గర్భిణీలు బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందిస్తున్నామన్నారు. అయినప్పటికీ రోజువారి కూలీలుగా పనిచేసే కుటుంబాలు పోషణ విషయంలో తగినంత శ్రద్ధ చూపడం లేదన్నారు. ఇటువంటి కుటుంబాలకు పోషక మాసోత్సవాలలో పోషకాహారం అందించడమే లక్ష్యం అన్నారు. అలాగే పోషకాహార లోపంతో ఉన్న గర్భిణీలు బాలింతలను గుర్తించి పౌష్టికాహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. బాలామృతం, బాలమృతం ప్లస్ అందించే రక్తహీనత ఉన్న వారిని గుర్తించి వైద్యులకు చూపించి వారు ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం పిల్లలకు ఆటపాటలు మాతృ పోషణ తక్కువ బరువు ఎంతో పౌష్టికాహారం లోపం ఉన్న పిల్లల వద్దకు వెళ్లడం కిశోర బాలికలకు ఆరోగ్య సూచనలు మొక్కలు నాటడం తదితర కార్యక్రమాలను చేపట్టారు. మరియు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ, ప్రాథమిక పాఠశాలలో మాపింగ్ కార్యక్రమం పై మగవారికి ప్రతిజ్ఞతో అవగాహనా తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు డి.ఇంద్రాణి, జె.మానిక, వి.సుజాతమ్మ, మహిళా పోలీస్ కోటేశ్వరి, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేపై అవగాహన ర్యాలీ కార్యక్రమం




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు గ్రామపంచాయతీలో నిర్వహించనున్న రీ సర్వే ప్రాజెక్టు పైన రెవెన్యూ శాఖ అధికారులు శనివారం సాయంత్రం అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద నుండి బస్టాండ్ సెంటర్ వరకు జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల టిడిపి అధ్యక్షుడు నీలం మాట్లాడారు. రీ సర్వే చేసేటప్పుడు రైతులు దగ్గరుండి భూములు చూపించి క్షేత్రస్థాయిలో రికార్డు చేయించుకోవాలని తెలియజేశారు. అధికారులు సర్వే చేసిన తర్వాత ఇబ్బందులు పడే దానికంటే అధికారుల సమక్షంలోనే భూములు సంరక్షించుకోవాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంచి ఆశయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టీసీ స్టాండ్‌లో 8 సంవత్సరాల బాబు

- ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లారు
- బాబుని సంరక్షించిన జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఆర్‌టీసీ బస్సు స్టాండ్‌లో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు 8 సంవత్సరాల బాబును బస్టాండ్‌లో వేకువ జామున వదలి వెళ్ళడంతో బస్టాండ్ నుండి పబ్లిక్ జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ సాధికారత అధికారిని బి.హేన సుజున్‌కి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో అది తెలిసిన వెంటనే జిల్లా బాలల సంరక్ష అధికారి బి.సురేష్ ఆర్‌టిసి బస్సు స్టాండ్‌కి వెళ్ళి అక్కడ బాబును హ్యాండ్ ఓవర్ చేసుకొని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారి ఆదేశాల ప్రకారం కొండయపాలెం కాప్ చిల్డ్రన్ హెూమ్ లో చేర్పించి బాబు ఎక్కడ నుండి ఇక్కడికి వచ్చాడనే దాని గురించి వివరాలను కౌన్సిలింగ్ చేసి తెలుసుకున్నారు. బాబు చెప్పిన వివరాల ప్రకారం వాళ్ల తల్లిదండ్రులు ఆచూకీ తెలిస్తే వెంటనే ఆ బాబుని ఆ తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని కావున ఈ బాబుకు సంబంధించి వారు ఎవరైనా జిల్లా బాలల సంరక్షణ అధికారి సెల్:9000789793ని సంప్రదించాలని తెలియజేశారు.

## ఐదు పాఠశాలలో తనిఖీ చేసిన ఎంఈఓ 2



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం ఆమెని చిరువెల్ల, మేకవారి పల్లి, ముస్తాపురం, వరికుంటపాడు గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలను శనివారం ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల వర్క్ బుక్కులను పరిశీలించారు. ఆమెని చిరువెల్ల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞాన సదస్సుపై అవగాహన : న్యాయమూర్తులు




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి ఆధ్వర్యంలో ముత్తుకూరు మండలం బ్రహ్మదేవి గ్రామ సమీపాన గోవిందరెడ్డి పాలెం ఎస్సీ కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమం నన్నం దీనయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం గురించి హక్కుల గురించి వివరించారు. ఈ నేపథ్యంలో బాల్యవివాహాల నిషేధం గురించి వాస్తవంగా బాల్యవివాహాలనిషేధ చట్టం 2006వ సంవత్సరంలో నిషేధించినట్లు అలా చేస్తే నేరంగా ప్రకటించింది చట్టం అని ఆమె తెలియజేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి మహిళలు అక్రమంగా రవాణా జరుగుతుందని అలా తరలించిన వారిని వ్యభిచార గృహాలకు తరలిస్తున్నారని ముఖ్యంగా బాల బాలికలను తరలించిన వారిని భిక్షాటనకు డ్రగ్స్ ను తరలించడానికి వాడుకుంటున్నారని కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉచిత న్యాయ సహాయము న్యాయం దృష్టిలో అందరూ సమానులే న్యాయానికి గొప్ప బీద అన్న తేడా లేదు అని అందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి ఈ న్యాయస్థానం ఉందని ఏ పౌరుడు ఆర్థిక కారణాల మూలంగా ఇతర కారణాల చేతగాని న్యాయ సహాయం అందించడానికి ప్రభుత్వం భావించిందని న్యాయ సేవ అధికారి కే.వాణి తెలిపారు. సమస్యలు ఉన్నవారు 15100 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి వారి సమస్యను తెలిపి సమస్య పరిష్కారం వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి విక్రమసింహ అదే విధంగా కోవూరు జూనియర్ సివిల్ జడ్జి శివ అమృత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ లెనిన్, సిడిపిఓ రాజ్యలక్ష్మి వీఆర్వో నారాయణ, వాలంటరీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాడెట్ మహిపాల్‌కు అభినందనలు : ప్రధానోపాధ్యాయులు




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి వెంగళరావు నగర్‌లో శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతూ సెప్టెంబరు 24 నుండి అక్టోబర్ 2 వరకు టెన్ ఆంధ్ర నావెల్ యూనిటీ చెందిన బండి మహిపాల్ పది రోజుల పాటు అరకు వ్యాలీలో ఎన్‌సీసీ నిర్వహించిన శిక్షణ శిబిరానికి ఎంపికై శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకుని వచ్చిన సందర్భంగా శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వెంకటేశ్వర్లు ఉదయం ప్రార్థన సమయం క్యారెట్‌ని ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. అందరూ దసరా సెలవులకు వారి తల్లిదండ్రుల తో బంధువులతో సరదాగా గడుక్కుంటే ఇంటికి దూరంగా ఎన్ని రోజులు కఠోర శిక్షను పూర్తి చేసుకుని రావడం ఎంతో మిగతా పిల్లలకు స్ఫూర్తిదాయకమని వారిని అభినందించారు. అనంతరం కడేట్ మహిల్ మాట్లాడుతూ ,శిక్షణ సమయంలో చాలా నేర్చుకున్నానని ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అన్నిటికీ మించి ట్రెక్కింగ్ చాలా ఉల్లాసవంతంగా జరిగిందని తెలిపారు. ఎన్‌సీసీ 10 ఆంధ్ర నావెల్ యూనిట్ ఏఎన్ఓ థర్డ్ ఆఫీసర్ తిప్పారెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ.. 10 ఆంధ్ర నావెల్ యూనిట్ నెల్లూరు కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గోదాం గవే, సౌజన్యంతో ప్రోత్సహితో ఎంపిక కాబడిన ఈ క్యాంపులో మొత్తం ఆరు రాష్ట్రాలు మూడు కేంద్ర పాలిత ప్రాంతాల నుండి 508 మంది క్యాండిడేట్స్ పాల్గొన్నారు. 13 ఆంధ్ర కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నూల్ నీరజ్ కుమార్ క్యాంప్ కమాండెంట్‌గా వ్యవహరించిన ఈ క్యాంపులో 10 ఆంధ్ర నావెల్ యూనిట్ నుండి మొత్తం 12 మంది పాల్గొనగా అందులో కావలి శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థి ఉండడం మన పాఠశాలకు పట్టణానికి గర్వకారణం అని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఈ పాఠశాల నుండి చాలామంది విద్యార్థులు అనేక రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి క్యాంపులకు ఎన్నికై మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని దేశానికి సేవ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాహిముద్దీన్, సరళ కుమారి, విజయలక్ష్మి, భాగ్యమ్మ, సృజన, వాసవి, జనార్ధన్, రాజా నాగలక్ష్మి, లావణ్య, తిరుపతయ్య, విజయభారతి తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ సభ్యులు మాల కొండారెడ్డికి చిరు సత్కారం




**కావలి, మేజన్‌న్యూస్ :** కావలి పట్టణంలో సామాజిక కార్యకర్త, లోకదాలత్ సభ్యులైన మాలకొండ రెడ్డిని శనివారం కావలి సభ్యులు అభినందనలతో కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ చర్చ్ ఈ సుధాకర్ రావు సబ్ జైల్ అధికారి చిన్న సుబ్బయ్య ఘనంగా సత్కరించారు. సంక్షేమ దినం సందర్భంగా జైలు అధికారి మాట్లాడుతూ.. ప్రజలకు చట్టాల పట్ల అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న మాలకొండ రెడ్డిని సందర్భంగా సత్కరించారు. కావలి లోకదాలత్ సభ్యులుగా మరియు జిల్లా సెంట్రల్ జైల్ సోషల్ ఇంకుబేషన్ సెంటర్ సభ్యులుగా ఖైదీలకు కౌన్సిలింగ్ ఇవ్వడం నేరాలకు వ్యసనాలకు దూరంగా జీవించాలని వారికి అవగాహన కల్పిస్తుంటారని, అలాగే ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చట్టాల పట్ల ప్రాథమిక అవగాహన కల్పించి సమాజాన్ని మేలుకొలుపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఐ.సాయి ప్రసాద్, జైల్ సిబ్బంది, కథల సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రాహ్మణక్రాక మేజర్‌కు పూడికతీత పనులు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** బ్రాహ్మణక్రాక మేజర్ బిట్ 2 పరిధిలో కాలువ పూడిక తీత పనులు శనివారం ప్రారంభించారు. బిట్ 2 సాగునీటి సంఘం అధ్యక్షులు చింతం శ్రీనివాసులు రెడ్డి, జలదంకి పంచాయతీ ఉప సర్పంచ్ కూరపాటి మాలకొండరెడ్డి, డిఈ శరత్ కుమార్‌లు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, ఉప సర్పంచ్ కూరపాటి మాలకొండరెడ్డి మాట్లాడుతూ.. బ్రాహ్మణక్రాక మేజర్‌కు అభివృద్ధి పనులు నిర్వహించక కాలువ పూడికతో నిండిపోయిందన్నారు. ఈ విషయాన్ని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి తెలపడంతో నిధులు మంజూరు చేయించారన్నారు. చిన్న క్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ క్రింది భాగంలో పొలాలకు రెండో పంట సాగునీరు ఇచ్చిన చరిత్ర గతంలో లేదని, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిల కృషితో ఈ సంవత్సరం రెండవ పంటకు సాగునీరు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ నాగార్జున రెడ్డి, సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు ఇస్కా అశ్వినీ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు ఏగూరి రఘు, కూరపాటి సుధాకర్ రెడ్డి, గోసు ప్రసాద్ యాదవ్, రామాల భాస్కర్ రెడ్డి, కూరపాటి సంతోష్ రెడ్డి, ఒంగోలు మాల్యాద్రి, రైతులు పాల్గొన్నారు.

## పార్కులను అందుబాటులోకి తీసుకురండి : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా శనివారం స్థానిక 16వ డివిజన్ జగదీష్ నగర్ పార్కు, 14వ డివిజన్ వేప దరువు పార్కు, 11వ డివిజన్ ప్రాంతంలో మూడు జెండాల సెంటర్ పార్కు, ఈసీఎస్ఆర్ పార్కు, 8వ డివిజన్ ప్రాంతంలోని రేబాల వారి వీధి పార్కు, బాల భవన్ పార్కు, 9వ డివిజన్ బంగ్లా తోట పార్కులను సందర్శించారు. పార్కులలో పచ్చదనం, క్రీడా పరికరాలు, ఆట వస్తువులు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించి, అవసరమైన నిర్మాణ పనులను వేగవంతం చేసి, పార్కులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్ రావు, ఈఈ అనిల్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్టికల్చర్ నరసింహారావు, శానిటేషన్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎస్టీపై ఎంపీడీవో సమీక్ష



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం మినగల్లు సచివాలయాన్ని శనివారం ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం జీఎస్టీ స్లాబులను గతంలో ఉన్న 18శాతం, 28శాతంను 5శాతం, 12శాతంగా తగ్గించినందున తగ్గించిన రేట్ల గురించి ప్రజలకు అవగాహన కల్పించవలసినదిగా సచివాలయ సిబ్బందికి సూచించారు. జీఎస్టీ రేట్లు తగ్గించినందువలన ప్రతి కుటుంబము సగటున 15వేల రూపాయలు ఆదాయం పొందే అవకాశం ఉంది కాబట్టి అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది ఈ విషయమై ప్రజలకు తగు సమాచారము తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకి అండగా టీడీపీ ప్రభుత్వం : ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం శ్రీ శక్తి పథకాన్ని ప్రవేశపెట్టి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించినప్పటి నుంచి ఆటో డ్రైవర్లకు రాష్ట్రంలోని జీవన ఉపాధి లేకుండా పోయిందని వారి ఆవేదనను అర్థం చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఆటో డ్రైవర్ల అకౌంట్లో అర్హులైన వారికి 15వేల రూపాయలు జమ చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పం. శనివారం ఆటో డ్రైవర్ల అకౌంట్లో 15వేల రూపాయలు జమ అయినట్లు తెలిపారు. అదే విధంగా కావలి పట్టణంలో శనివారం ఎస్ఎంకె కళ్యాణ మండపం వరకు ఆటోల ర్యాలీను నిర్వహించారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ.. వారి సమస్యలను అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కనిన కలలు సాకారం అవుతున్నాయని, డ్రైవర్లు కష్టజీవులని ఆర్థికంగా స్థిర పడాలనేది వారి ధ్యేయమని తెలిపారు. కావలి నియోజకవర్గంలో 1888 మంది ఆటో డ్రైవర్లకు 15000 చొప్పున మొత్తం రెండు కోట్ల 84లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. డ్రైవర్లు అనవసర వేధింపులకు గురికాకూడదని పోలీస్ శాఖకు ఎమ్మెల్యే తెలిపారు. తాగి డ్రైవ్ చేయడం తప్ప వేరే కారణాలు కేసు పెట్టకూడదని లైసెన్సు లేకుండా కూడా రూల్ ప్రకారం సలహాలు ఇవ్వాలి కానీ వేధించకూడదని తెలిపారు. ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్స్, లైసెన్స్ సౌకర్యాలు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో సన్ని వంశీకృష్ణ, డిఎస్పి శ్రీధర్, ఆర్టీవో మురళీధర్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, తహసిల్దారు శ్రావణ్ కుమార్, కావలి ఎంపీడీవో శ్రీదేవి, బోగోలు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, కావలి ఏఎంసీ చైర్మన్ అలేఖ్య టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, బాబు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ సభను జయప్రదం చేయండి



**మంద వెంకటేశ్వరరావు మాదిగ**

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 19వ తేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నెల్లూరు రానున్నారని ఆయన సభను జయప్రదం చేయవలసిందిగా కోరుతూ శనివారం వింజమూరులోని స్థానిక వి.ఆర్ ఫంక్షన్ ప్లాజాలో ఉదయగిరి నియోజకవర్గస్థాయి, సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జీ పందిటి అంబేద్కర్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ సమీక్షా సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మార్పిస్ జాతీయ నాయుకులు జిల్లా ఇన్‌చార్జ్ మంద వెంకటేశ్వరరావు మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్‌మాదిగలు హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. 30 సంవత్సరాలపాటు అలుపెరుగనిపోరాటం చేసి నేడు సాధించి ఎన్నో ఫలాలు జాతికి అంకితం చేసిన మహాజన నేత నెల్లూరు గడ్డపై అడుగు పెట్టే లోపల వేలాది మంది మాదిగలు తరలి వచ్చే విధంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఎవరికి వారు సిద్ధం కావాలని ఈనెలలో జరగబోయే మండలస్థాయి సమావేశాలు ప్రతీ మాదిగ బిడ్డ విజయవంతం చేయాలని వారు కోరారు. అదేవిదంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగలు మాట్లాడుతూ.. ఈనెల 19న మందకృష్ణ మాదిగ పర్యటన జయప్రదం చేయాలని ఉదయగిరి నియోజకవర్గంలోని 8మండలాల నాయకులు ఎవరికీ వారు జయప్రదం చేయుటకై పనిలో ఉండాలని మాదిగల ఆత్మగౌరవ పతాకాన్ని ఎగురవేసిన గొప్ప నేత అలాంటి నాయకుడి రాకను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ ఎమ్మార్పీఎస్ నాయకులు ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మంద సుజాత మాదిగ, బెజవాడ బాల గురవయ్య మాదిగ, గొలపల్లి మోహన్‌రావు మాదిగ, గంగపట్ల సింహాద్రి మాదిగ, గోచిపాతల ఆనంద్ రావు మాదిగ, గోసాల సుధాకర్ మాదిగ, ములబంటి సుధాకర్ మాదిగ, కొడవటికంటి రాజ్ కిరణ్ మాదిగ, చెరుకూరి వెంకటేష్ మాదిగ, పొజర్ల తిరుపాలు మాదిగ, బర్రె అర్జున్ మాదిగ, కంచపాటి భాగ్యరాజ్ మాదిగ, గంగపట్ల వెంగళరావు మాదిగ, పేముల మాల్యాద్రి మాదిగ, కె.రాజయ్య మాదిగ, సిహెచ్ రాకేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన సర్వసభ్య సమావేశం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశ శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా సాగింది. స్థానిక ఎంపీడీవో ఎంవి మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎంపిపి పలుగోటి పెంచలమ్మ జడ్పిటిసి సభ్యుడు చిత్తలూరు పోలయ్య ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు. వీటిపై ప్రజా ప్రతినిధులు పంచాయతీలలో సమస్యలను లేవనెత్తి అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీ మాట్లాడుతూ.. అధికారులు అభివృద్ది పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి పట్ల తాము కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరు కాకపోవడాన్ని వారు తప్పుపట్టారు. మరొకసారి రిపీట్ చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుభద్ర ఎంపీటీసీలు సర్పంచులు, సొసైటీ అధ్యక్షుడు అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు మాజీ ఎంపీపీ నోటీ రమణారెడ్డి ఏపీవో సురేంద్రబాబు, ఏబీఎన్ రాధా ఆర్ అండ్ బీఏఈ, ఆర్డబ్ల్యూసీ ఏఈ, విద్యుత్ శాఖ అధికారి నాగభూషణ్ నాయక్, ఇదితరులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార ఉత్సవాలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** ఐసిడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అనంత సాగరం భాగ్యమ్మ సెంటర్ నందు నెల వారి పౌష్టికాహారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ పద్మావతి మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై నెలరోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పాలు, గుడ్లు, ఆకుకూరలు ఎక్కువ తీసుకోవడం వల్ల గర్భిణీలు, బాలింతలకు ఎంతో పౌష్టికాహారం అందుతుందని అన్నారు. రక్తహీనతతో ఉన్నవారు ఐరన్ ఎక్కువగా ఉండే కాయగూరలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శారదమ్మ అంగన్వాడి వర్కర్ భాగ్యమ్మ, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## దేవి శెట్టిని పరామర్శించిన కోటంరెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని ప్రధాన రహదారి యందు నివాసముంటున్న బాలకృష్ణ వీరాభిమాని దేవిశెట్టి కృష్ణ పెరుమాళ్ళు ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు విషయాన్ని తెలుసుకున్న బాలకృష్ణ సేవా సమితి జిల్లా అధ్యక్షులు, నూడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య విషయాన్ని కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాలేపాటి చైతన్య బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు షేక్ షరీఫ్ సొసైటీ డైరెక్టర్ గని శ్రీనివాసుల నాయుడు తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి ఎల్‌సి రమణారెడ్డి, రవి బాదుల్లా కటకం ప్రసన్నకుమార్ తదితరులు ఉన్నారు.

## నుడా చైర్మన్‌కు సత్కారం

**సన్మానించిన ఏల్చూరి కుటుంబ సభ్యులు**



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని శ్రీ సత్యనారాయణ షాపింగ్ మాల్ అధినేత ఏల్చూరి సతీష్ కుటుంబ సభ్యులు నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డిని ఘనంగా సన్మానించారు. శనివారం ఆయన ఉదయగిరిలోని ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమానికి హాజరై తిరుగు ప్రయాణంలో వింజమూరుకు విచ్చేశారు ఈ సందర్భంగా సత్య నారాయణ షాపింగ్ మాల్ అధినేత సతీష్, తనయుడు సంజయ్ కోటంరెడ్డిని సాదరంగా ఆహ్వానించి శాలువా పూలమాలతో సన్మానించారు. వింజమూరు పట్టణంలో భారీ స్థాయిలో షాపింగ్ మాల్ నిర్వహించడం కొంతమందికి ఉపాధి అవకాశం కల్పించడం సంతోషదాయకమన్నారు ఈ కార్యక్రమంలో మాలేపాటి చైతన్య ఎల్‌సి రమణారెడ్డి షేక్ షరీఫ్ సొసైటీ డైరెక్టర్ గని శ్రీనివాసుల నాయుడు కటకం ప్రసన్నకుమార్ మలినేని పవన్ సతీష్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఏపీ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో అధ్యయన యాత్ర

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త అధ్యయనంలో భాగంగా నెల్లూరు జిల్లాలోని నెల్లూరు రూరల్ మండలం నందు నారాయణరెడ్డి పేట గ్రామంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు పముజుల దశరథ రామయ్య ప్రారంభించారు. అధ్యయనం యాత్ర నారాయణరెడ్డి పేట గుమ్మలదెబ్బ వడ్డీ పాలెం తర్వాత ఆత్మకూరు నియోజవర్గం, సంగం గ్రామంలో అధ్యయన యాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లల మర్రి నాగేశ్వర రావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టిముక్కల బాలాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పముజుల హరి, చేనేత నాయకులు ఆకురాతి లక్ష్మీకాంతం, రిటైర్డ్ ఎమ్మార్వో సానం శ్రీనివాసులు, వీవర్స్ టైం



పత్రిక ఎడిటర్ పూజల అర్జున్, మాజీ ఎంపీ టీసీ కుండ సుబ్బారావు చేనేత నాయకులు కొరిగే తిరుపాల్, చేనేత నాయకులు బంద ఆదయ్య అనంతరం హసనాపురం, కావలి ఎడవెల్లి గ్రామాలను సందర్శిస్తారు. కార్యక్రమంలో చేనేత కార్మికులు చేనేత నాయకులు పాల్గొన్నారు.

# నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్పీ






**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో జరుగుతున్న నేరాలపై నెలవారి సమీక్ష సమావేశం శనివారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం జిల్లా ఎస్పీ డా., అజిత వేజెండ్ల నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లాలోని పోలీసు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించి, ప్రజా జీవన విధానంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడమని ఎస్పీ వివరించారు. మహిళల భద్రత, డ్రగ్స్ నిర్మూలనపై ప్రత్యేక దృష్టిసారించామని, ఎక్కడ రాజీపడే ప్రసక్తే లేదని ఆమె తెలియజేశారు. అదేవిధంగా కే హెచ్ ఓ జే టూల్ గురించి, సైబర్ నిరాలపై జిల్లా పోలీసు అధికారులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా సఖివన్ స్టాప్ సెంటర్ అధికారుల ద్వారా పొక్సో కేసులలో బాధితులకు వచ్చే కాంపన్ సెషన్ గురించి తెలియజేశారు. మట్కా, గ్యాంబ్లింగ్ క్రికెట్ బెట్టింగ్, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. కేసు విషయంలో టెక్నికల్ ఎవిడెన్స్ సేకరించి దర్యాప్తు చేయాలని తద్వారా కన్విక్షన్ రేటు పెంచవచ్చు అన్నారు. ఓపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, రౌడీ షీటర్లు కదలికలు కార్యకలాపాలపై నిరంతరం నిఘ పెంచి, అతిక్రమిస్తే వారి బెయిల్ రద్దు చేయించి కోర్టు ద్వారా మరల రిమాండ్ పంపాలని ఆదేశించారు.

## రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి

రోడ్డు ప్రమాదాల నివారణకై తగు ముందస్తు చర్యలు తీసుకోవడంతోపాటు.. ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల కట్టటికి తగు రీతిలో చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా డ్రోన్ సర్వేలెన్సు విడివిడిగా చేయాలని ముఖ్యంగా అన్ని ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా అవగాహన కల్పించి తప్పక ఏర్పాటు చేసుకునేలా చూడాలని తెలిపారు. అనుమానిత ప్రాంతాలలో కార్డెన్ ఆపరేషన్స్ నిర్వహించాలని ఆదేశించారు. క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ప్రజలకు జవాబుదారితంగా ఉండాలని, విధి నిర్వహణలో సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని తద్వారా పరిశీలించి పరిష్కరిస్తామని సూచించారు. పిజిఆర్ఎస్ పిటిషన్లను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లాలోని పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, ఫోక్సో, రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సీఆర్పీఎస్ కేసులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, డిపిఓకు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్బిడబల్యు, ఎంపీడీఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీ గురించి సర్కిల్ వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్ సౌజన్య, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, పి పి, ఏపీపీ, సఖి వన్ స్టాప్ సెంటర్ అధికారులు, ఎస్బి, రూరల్, కావలి, ఆత్మకూరు, కందుకూరు, ఉమెన్ పిఎస్, ఏఆర్ డిఎస్పిలు, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# జంతు పరిరక్షకులే..జంతు ఉద్యానవనానికి వెన్నుముక!

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్ :** జంతు పరిరక్షకులే జంతు ఉద్యానవనాలకు నిజమైన వెన్నుముక లాంటి వారని శ్రీ వెంకటేశ్వర జూపార్క్ క్యూరేటర్ సి.సెల్వం(చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్) ప్రశంసించారు. శనివారం 'అంతర్జాతీయ జూ కీపర్స్ దే"సందర్భంగా స్థానిక శ్రీ వెంకటేశ్వర జూపార్క్ నందు కీపర్స్ డేని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్యూరేటర్ సెల్వం విచ్చేశారు. ఆయన చేతులు మీదుగా జూ పార్క్ లో విధులు నిర్వహిస్తున్న అత్యంత విశిష్ట జంతు పరిరక్షకులకు మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూ పార్క్ లోని జంతువులను నిత్యం పర్యవేక్షిస్తూ వాటి బాగోగులు చూస్తున్న కీపర్స్ కృషి అభినందనీయమన్నారు.జూ 'లా'అంటే.. కేవలం జంతువులు గురించి మాత్రమే కాదు దానికి దయ, నైపుణ్యంతో సంరక్షణ అందించే వ్యక్తుల గురించి కూడా అని అన్నారు. జూలో పని చేస్తున్న కీపర్లు అవ్యక్త హీరోలని వారు తమ రక్షణలో ఉన్న జంతువులు ఆరోగ్యం శ్రేయస్సు అలాగే సంతృప్తికరమైన జీవితాన్ని నిర్ధారిం చడానికి అదృశ్యంగా, అనిర్వ చయనీయంగా పనిచేస్తారని కొనియాడారు. జంతువుల ప్రవర్తన పై వారి లోతైన అవగాహన విజయ వంతమైన ప్రజా జన కార్యక్రమాలు అలాగే ప్రభావితవంతమైన సంరక్షణ ప్రయత్నాలకు అత్యవసరమైనదని ఆయన తెలిపారు. అనంతరం అసిస్టెంట్ క్యూరేటర్ జగదీష్ చంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ కీపర్ ఉద్యోగానికి అవసరమైన ప్రత్యేక నైపుణ్యాలు అలాగే నిబద్ధతను వివరించారు. జాతి నిర్దిష్ట ఆహారాన్ని తయారు చేయడం, స్వచ్ఛమైన క్లోజర్లు నిర్వహించడం, పర్యావరణ సంతృప్తి అందించడం, జంతువుల ఆరోగ్యంలోని సూక్ష్మమైన సంకేతాలను పర్యవేక్షించడం వరకు కీపర్లు అసాధారణ నిబద్ధతతో నిర్వ హిస్తారన్నారు. జూ కీపర్ల యొక్క కృష్ణమైన పనిని గుర్తించడానికి మరియు వారి వృత్తి గురించి అవగాహనను పెంచడానికి అంతర్జాతీయ జూ కీపర్స్ డేను ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని ఆయన వివరించారు.

# రేపటి నుంచి స్కూల్ గేమ్స్ ఎంపికలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సోమ, మంగళవారాల్లో మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్స్ జరగనున్నట్లు ఎంఈవో-1 టీ.వెంకటేశ్వర్లు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం అథ్లెటిక్స్, వాలీబాల్, చెస్ పోటీలు, మంగళవారం కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, యోగా, ఖోఖో క్రీడలు జరుగుతాయన్నారు. క్రీడల్లో 6 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులు అండర్-14, 17 విభాగాల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు ప్రవేశ దరఖాస్తుతో సోమవారం ఉదయం క్రీడా మైదానానికి చేరాలన్నారు. కృష్ణంపల్లి, ఉదయగిరి బీసీ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్, రియాజ్లు ఎంపికలు నిర్వహిస్తారన్నారు. మరిన్ని వివరాలకు 6300746554, 9441986879 అనే నెంబర్లను సంప్రందించాలని ఆయన కోరారు.

# డిజిటల్ మార్కెటింగ్‌లో ఉచిత శిక్షణ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక న్యాక్ శిక్షణా కేంద్రంలో పీఎం అజయ్ పథకం కింద ఎస్సీ నిరుద్యోగ యువతీ, యువకులకు డిజిటల్ మార్కెటింగ్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కేంద్రం నిర్వాహకులు లక్కినేని ప్రకాష్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రెండు నెలలపాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమానికి 17 ఏళ్లు నిండిన వారు అర్హులన్నారు. శిక్షణ సమయంలో ఉచిత స్టేషనరీ, దూరప్రాంతం నుంచి వచ్చే వారికి ఉచిత వసతి కల్పించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9177327797 అనే సంప్రదించాలని ఆయన కోరారు.

# 250 మంది ఆటో డ్రైవర్లకు ఆర్థికసాయం

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆటో రిక్షా, మ్యాక్సీ, క్యాబ్, మోటార్ క్యాబ్ 250 మంది డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి 15వేల రూపాయలు శనివారం లబ్ధిదారులు ఖాతాలో జమ చేసినట్లు ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ పేర్కొన్నారు. ఆత్మకూరులో ఆటో డ్రైవర్ల సేవలో లబ్ధిదారులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# భారతమ్మ ఆకస్మిక మరణం బాధాకరం

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** కామిరెడ్డిపాడు గ్రామ సర్పంచ్ బుట్టి భారతమ్మ అకస్మిక మరణం చాలా బాధాకరమని మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, సోమశిల గ్రామం మాజీ సర్పంచ్ ఉప్పల విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె లేని లోటు కామిరెడ్డిపాడు గ్రామపంచాయతీ ప్రజలకు తీరంలోని ఆమె పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తానని తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహాన్నీ దహనం చేసిన వారిపై చట్టపరమై చర్యలు తీసుకోవాలి

**శీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేయడం అత్యంత సిగ్గుచేటు అమానవీయ చర్యగా సిపిఐ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం అణిచివేతకు గురైన వర్గాలు నాయకుడు మాత్రమే కాదు భారత రాజ్యాంగ నిర్మాత అని గుర్తు చేశారు. ఆయన విగ్రహాన్ని అపవిత్రం చేయడం అంటే భారత గణతంత్ర ఆత్మపై దాడి చేయడమేనని పేర్కొన్నారు ప్రభుత్వం వెంటనే నిందితులను గుర్తించి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అంధకారంలో అక్కుర్తి, పట్టించుకోని విద్యుత్ డిపార్ట్మెంట్ అధికారులు

**శ్రీకాళహస్తి రూరల్ మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి గ్రామంలో అంధకారం నెలకొంది. శనివారం వేకువజాము నుంచి వర్షం కురవడంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. అయితే రాత్రి వరకు పునరుద్ధరించకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాగునీటి కోసం అవస్థలు పడ్డారు. విద్యుత్ లేకపోవడంతో దోమలు స్వైరవిహారం చేశాయి. దీంతో చిన్నపిల్లలు, వృద్ధులు అల్లాడిపోయారు. అక్కుర్తి వద్ద ఉన్న రైల్వే అండర్‌బ్రిడ్జి కింద వర్షపు నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కాగా విద్యుత్ శనివారం అర్ధరాత్రి వరకు కూడా పునరుద్దరణ కాలేదు. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్‌ను పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన 13 మందికి జరిమానా

**- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ నారాయణ**



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** మద్యం తాగి వాహనాలు నడిపిన 13 మందిపై చిత్తూరు ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, చిత్తూరు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ సాయినాథ్ పర్యవేక్షణలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ నిర్వహించిన తనిఖీల్లో మద్యం మత్తులో వాహనాలు నడిపిన 13 మంది పట్టుబడ్డారు. వీరిని అక్టోబర్ 4న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయమూర్తి కుమారి ఉమా దేవి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున, మొత్తం రూ.1,30,000 జరిమానా విధించారు. రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘించే వారిపై ఇకపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ఇది డ్రైవర్ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకూ ముప్పు కలిగిస్తుందని పేర్కొన్నారు. మోటారు వాహనాల చట్టం సెక్షన్ 185 ప్రకారం మొదటిసారి నేరం చేస్తే రూ.10,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష, రెండోసారి అయితే రూ.15,000 జరిమానా లేదా 3 సంవత్సరాల జైలు శిక్ష విధించబడవచ్చని వివరించారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం తాగి డ్రైవింగ్ చేయరాదని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ముత్యాలపాడు దళితవాడలో బగ్గుమన్న పాత కక్షలు పరస్పర దాడిలో ఇద్దరికి గాయాలు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ముత్యాలపాడు దళితవాడలో అర్ధ రాత్రి పాత కక్షలు భగ్గుమన్నాయి. ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యక్తిగత వివాదాల నేపథ్యంలో రెండు వర్గాల వారు మద్యం మత్తులో కర్రలు, రాళ్లతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈ ఘర్షణలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. గత కొంత కాలంగా ఇరు వర్గాల మధ్య వివాదాలు నడుస్తున్నాయి. ఈ పాత కక్షలు ఎంతవరకు దారి తీస్తాయో అనే అనుమానాలతో దళితవాడ ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

## అంబేద్కర్ విగ్రహం దహనం చేసిన నిందితులను శిక్షించాలి

**- ఐడిజెఎన్ అధ్యక్షుడు డి కిరణ్ కుమార్**



**తడ, మేజర్ న్యూస్ :** వెదురుకుప్పం మండలం దేవళంపేటలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని ఇంటర్నేషనల్ దళిత జర్నలిస్టు నెట్వర్క్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు డి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నందు విలేకరుల సమావేశంలో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా ఈ దారుణానికి ఒడిగట్టిన నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని కోరారు. ఈ ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్, జిల్లా ఎస్పీ స్పందించి విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఐ డి జే ఎన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కలిసిన రామ్‌శెట్టి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ సుబ్రమణ్య స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు బిజెపి నాయకులు రామ్ శెట్టి రాజశేఖర్, గుంటూరు జిల్లా సత్తనపల్లి ఎమ్మెల్యే శ్రీ కన్నా లక్ష్మీనారాయణని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## కలిగిరి కొండపై కిటకిటలాడిన భక్తజనం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** కలిగిరి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత కలిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులతో కిట కిటలా డారు. మూడవ శనివారం కావడంతో స్వామి వారి దర్శనార్థం కోసం భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో సుప్రభాత సేవ నుండి ఆలయ మూలవిరాట్ అయిన కలిగిరి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక అర్చనలు అభిషేకాలను ఘనంగా నిర్వహించారు. కలిగిరి కొండపై స్వామివారి పాద ముద్రం వద్ద మహిళా భక్తులు కర్పూర హారతులతో ప్రత్యేక పూజలను చేపట్టారు. అనంతరం పూతలపట్టు మండలం కొత్తూరు గ్రామస్తులు స్వామివారికి ప్రత్యేక అర్చన అభిషేకాలను నిర్వహించారు. మూడో శనివారం కావడంతో స్వామివారి దర్శనం కోసం కోలగిరి కొండపై వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో కలిగిరి కొండ వెంకటేశ్వర స్వామి ఆలయ ఈవో దిలీప్ స్వామి వారి దర్శనార్థం కోసం భక్తులకు బార్కేట్లను ఏర్పాటు చేసి స్వామివారి దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు మండలంలోని పలు గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.





## ఆటో డ్రైవర్లను ఆర్థికంగా ఆదుకోవడమే ప్రధాన ఉద్దేశం

**- డ్రైవర్లను సత్కరించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆటో డ్రైవర్ల ఆర్థిక కష్టాలు తీర్చే మంచి ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన "ఆటో డ్రైవర్ల సేవలో" సంక్షేమ పథకంపై హర్షం వ్యక్తం చేస్తూ నగరంలోని ఆటో డ్రైవర్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కార్యాలయం ప్రజాదర్బార్‌లో సంబరాలు చేశారు. తమ సంక్షేమం కోసం ఆలోచించి మంచి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే ఆటో డ్రైవర్లకు మిఠాయిలు తినిపించారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెదేపా చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు సీఆర్ రాజన్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, తెదేపా నగర అధ్యక్షుడు నరేష్, నాయకులు మోహన్ రాజ్, వెంకటేష్ యాదవ్, శరత్, పచ్చయప్ప, ఉదయ్ కుమార్, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం

**- సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**

**-ఎమ్మెల్యే చేతుల మీదగా భీమవరం గ్రామంలో తారు రోడ్డు ప్రారంభోత్సవం**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. నాయుడుపేట మండల పరిధిలోని మేనకూరు నుంచి భీమవరం గ్రామం వరకు నూతనంగా ఏర్పాటు తారు రోడ్డును సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లతో కలసి ప్రారంభించారు. ముందుగా మేనకూరు గాంధీ సెంటర్లో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మేనకూరు నుంచి భీమవరం వరకు 88 లక్షల నాబార్డ్ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన తార్ రోడ్డును ఎమ్మెల్యే విజయశ్రీ ప్రారంభించారు. రోడ్డు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయ శ్రీ కి గ్రామస్తులు పూలబాట వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం తట్ట మట్టి పోసిన దాఖలాలులేవన్నారు. కూటమి ప్రభుత్వం రా గానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ము ఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించారన్నారు. అందులోభాగంగా ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, తారు రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని ఆమె పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి, కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ బి రమణయ్య, ఏ ఈ శ్రీనివాస రావ్, తహసీల్దార్ రాజేంద్ర, ఎంపీడీఓ సురేష్ బాబు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్, నాయకులు నెలవల రాజేష్, పార్థసారథి, పేరంశెట్టి శ్రీరామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

**- మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఆటో డ్రైవర్ల కష్టాన్ని సీఎం చంద్రబాబు దగ్గరగా చూశారని ఓజిలి టిడిపి మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు అన్నారు. వారి కష్టాలను తీర్చేందుకే ఆటో డ్రైవర్ల సేవలో అనే పథకానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. స్త్రీ శక్తి పథకం వల్ల నష్టపోతున్నామంటూ డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేయడంతో వారికి అండగా నిలిచేందుకు ఏడాదికి 15000 ఇచ్చేందుకు చంద్రబాబు ముందుకు వచ్చారని వెల్లడించారు. ఏపీ ప్రభుత్వంపై రూ.466 కోట్ల భారం పడనుందని వివరించారు. స్త్రీ శక్తి పథకం వల్ల జీవనోపాధి ఇబ్బంది ఎదురైన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక సాయం చేసి సీఎం చంద్రబాబు గొప్ప మనసు చాటుకున్నారని. మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న చంద్రబాబు నాయుడు... ఆటో డ్రైవర్ల కోసం కూడా నూతన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అలాగే ఆటో యజమానుల కోసం ప్రభుత్వం గ్రీన్ ట్యాక్స్‌ను కుదించిందని, రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను ప్రభుత్వం రూ.3 వేలకు తగ్గించడంపై మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద అందే సహాయం వాహన రిపేర్లు, కుటుంబ అవసరాలు, ఇతర ప్రయోజనాలకు ఉపయోగపడుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు సీఎం చంద్రబాబుని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు కోరారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ : మండల ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ చౌదరి



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాలలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ చౌదరి మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తగా ఆటో మిత్ర ద్వారా 6777 మంది లబ్ధిదారులకు బ్యాంకు రూపాయలు 15000 ఖాతాలో జమ చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వ సహకారాన్నిఅందిపుచ్చుకోవాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు స్వయం కృషితో ఉపాధి కోల్పోకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ చేసిందని అనిల్ కుమార్ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను రూ. 4000 కు పెంచామన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ. 15000 పెన్షన్ అందిస్తున్నామన్నారు. దీపం -2 ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామన్నారు. స్త్రీశక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు. తల్లికి వందనం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంత మందికి ఏటా రూ.15000 ఆర్థిక సాయం అందించారు. ఆటోడ్రైవర్లు ఆత్మాభిమానంతో వ్యవహరిస్తూ మహిళలకు గౌరవం అందించాలన్నారు. ఎవరైనా తమ వాహనంలో వస్తువులు లో వస్తువులు పోగొట్టుకుంటే తిరిగి తెచ్చి ఇచ్చే విధానం అభినందనీయమన్నారు. పరిమితికి మించి ఎక్కువ మందిని ఆటోలో ఎక్కించుకొని ప్రమాదకర రీతిలో ప్రయాణం చేయడాన్ని నియంత్రించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి క్లినిక్ల తనిఖీ



**పలమనేరు మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.టి సుధారాణి పలమనేరు అర్బన్ పరిధిలోని ఆర్ఎంపి క్లినిక్స్ పై ఆకస్మిక తనిఖీ చేశారు. ఆర్ఎంపి వారు ఇష్టం వచ్చినట్లు చికిత్స చేయరాదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని, ఇంజక్షన్లు, సెలైన్స్ ఇవ్వడం నేరమని తద్వారా చర్యలు తీసుకొనడం జరుగుతుందని హెచ్చరించారు. టీ.ఎస్ రామచంద్ర ఆర్ఎంపీ క్లినిక్ నందు విచ్చలవిడిగా సెలైన్లు, ఇంజక్షన్లు వాడుతూ పట్టుబడ్డారు. ఇతనిపై చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. పబ్లిక్ హెల్త్ ఆక్ట్ ప్రకారం ప్రజల ఆరోగ్యం కాపాడడం అందరివిధి అని, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకొనిబడునని ఆమె తెలిపారు.

# ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం

- ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కునే సంస్కృతి వైసీపీది
- కూటమి సూపర్ సిక్స్- సూపర్ హిట్
- ఆటో డ్రైవర్ల సంక్షేమానికి రూ 436 కోట్లు ఖర్చు : కోటంరెడ్డి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో కూటమి నాయకత్వం ఆటోవాలా కదిలిందని, ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం తరుస్తుందని వారి సంక్షేమానికి 436 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయగిరి మండల కేంద్రంలోని గండిపాలెం సర్కిల్ నుండి ఆటో డ్రైవర్లు ఆటోలతో టిటిడి కళ్యాణమండపం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హాజరయ్యారు. ఆటో డ్రైవర్లు నిర్వహించిన ర్యాలీలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆటోను నడిపి ఆటోవాలాలకు మద్దతుగా నిలిచారు. అనంతరం టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమానికి ఉదయగిరి టిడిపి మండల కన్వీనర్ సిహెచ్ బయ్యన్న, అధ్యక్షత వహించారు. ఆటో డ్రైవర్లను యూనియన్ నాయకులను, ముఖ్య అతిథులు నాయకులు, శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం టిడిపి అన్నారు. అనంతరం కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. అక్టోబర్ 4 అనగా ఈరోజు ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏడాదికి 15వేలు చొప్పున అందిస్తుందన్నారు. ఆటో, మ్యాక్స్ క్యాబ్, మోటర్ క్యాబ్, డ్రైవర్లకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2లక్షల 90వేల 669 మందికి, 436కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా, 1406 మంది డ్రైవర్లకు రెండు కోట్ల 10 లక్షల 90వేల రూపాయలు లబ్ధి చేకూరిందన్నారు. ప్రపంచాన్ని నడిపించేది డ్రైవర్ల అని ప్రతి పనిలో డ్రైవర్లది ముఖ్యపాత్ర అని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో, పదివేల చొప్పున డ్రైవర్లకు ఇచ్చి, జరిమానాల ద్వారా 15వేల రూపాయలు వసూలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఇది కాకుండా గుంతల రోడ్లలో ఆటోలు మరమ్మతులకు గురై, సంపాదించుకున్న సొమ్ము రిపేర్లకు సరిపోయిందని తెలిపారు. ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి, సూపర్ సిక్స్ అమలు పరచలేరని, ప్రతి సభలో చెప్పారన్నారు. అసాధ్యాన్ని సైతం సుసాధ్యం చేసుకుంటూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అభివృద్ధి సంక్షేమం వైపు రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశారని, ఈ ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమానికి ఆహ్వానించడం, ఉదయగిరి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరుకోవడం, నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి అభివృద్ధిలో, నేను పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఒక కోటి 50లక్షల రూపాయల, నుడా నిధులను వెచ్చించి వింజమూరులో డ్రైనేజీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉదయగిరి అభివృద్ధికి నాలుగు వేల నుండి 5వేల కోట్ల రూపాయలు అవసరం ఉందని, సంపద సృష్టించే పనిలో, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిరంతరం శ్రమిస్తున్నారు. అందుకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో ముఖ్య పట్టణమైన వింజమూరు మండల కేంద్రంలో నుడా లేఔట్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, అందుకు కొన్ని శక్తులు అడ్డగిస్తున్నాయని అయినా అధికమిస్తామని తెలిపారు. దీని ద్వారా వచ్చే సంపదను అభివృద్ధికి ఖర్చు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, అమరావతి పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు, భారత ప్రధాని నరేంద్ర మోడీ, సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్, కృషి చేస్తున్నారన్నారు. నిధుల లోటు ఉన్నప్పటికీ ఉదయగిరి అభివృద్ధికి శక్తి వంచన లేకుండా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కృషి చేస్తున్నట్లు కొనియాడారు.




ఆటో డ్రైవర్ల అందరూ వారి కుటుంబ సంక్షేమం కోసం ఇన్సూరెన్స్ చేసుకోవాలని కుటుంబానికి భరోసాగా నిలవాలని ప్రతి వృత్తిని వారు గౌరవించుకోవాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఆయన ఆరాధ్య దైవం సినిమా హీరో, హిందూపురం ఎమ్మెల్యే, నందమూరి బాలకృష్ణను స్మరించుకున్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డిని స్థానిక నాయకులు ఆటోడ్రైవర్లు యూనియన్ నాయకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జనసేన నియోజకవర్గ కోఆర్డినేటర్ కొట్టే వెంకటేశ్వర్లు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్, కదిరి రంగారావు, రాజకీయ కార్యదర్శి మాలేపాటి చైతన్య, రాష్ట్ర కార్యదర్శి ఎల్సి రమణారెడ్డి, మద్దసాని వెంకటేశ్వర్లు, మట్ల శాంతి, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్ కే రియాజ్, సొసైటీ చైర్మన్లు, చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, గడ్డం వెంకటేశ్వర్లు, అల్లిక మధు, గండిపాలెం ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడుసుమల్లి వెంకటసుబ్బయ్య, మండల కన్వీనర్లు, సీనియర్ నాయకులు, గూడా నరసారెడ్డి, కప్ప ప్రభాకర్, చింతల శ్రీనివాసులు, పేలపూడి వెంకటరత్నం, ఉండేల గురువారెడ్డి, చంద్ర మధుసూదన్ రావు, బిజ్జం కృష్ణారెడ్డి, పోలినేని చంద్రబాబు, పులిగుంట్ల మధు మోహన్ రెడ్డి, తిరుమలరెడ్డి, బిజెపి అధ్యక్షులు విజయలక్ష్మి నారాయణరెడ్డి, కల్లూరి సురేందర్ రెడ్డి, కలివేల జ్యోతి, చికుర్తి రవీంద్రబాబు, చిదర్ల మల్లికార్జున, నియోజకవర్గంలోని కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా స్వదేశీ

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి, మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న సేవ పక్షోత్సవాల సందర్భంగా స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో బిజెపి ఖాది సంతను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి భారతీయుడు ట్రంప్ విధించిన సుంకానికి నిరసనగా స్వదేశీ వస్తువులను వాడాలని, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని కోరుతూ ప్రతి ఇంటా స్వదేశీ, ఇంటింటా స్వదేశీ నినాదంతో మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యాకసిరి ఫణి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబోలు రాజేష్, కార్యదర్శి ముక్కు రాధాకృష్ణ గౌడ్, జిల్లా కార్యదర్శి రత్నం నాయుడు, జిల్లా కిసాన్



మోర్చా ప్రధాన కార్యదర్శి హర్ష, బీజేపీ నాయకులు దాసరి ప్రసాద్, యువమోర్చా నాయకులు భరత్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు దువ్వూరు రాధాకృష్ణారెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ఆంజనేయులు రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి హుండీ లెక్కింపు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్ట లో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు సెప్టెంబర్ 15వ తేదీ నుండి అక్టోబర్ 4వ తేదీ వరకు 20 రోజులకు అమ్మవారి ఆలయం నందు ఉన్న హుండీలు లెక్కింపు ద్వారా 30లక్షల 45వేల 197 రూపాయలు, అన్నదానం హుండీ ద్వారా 69వేల 124 రూపాయలు మొత్తం 31లక్షల 14వేల 321 రూపాయలు వచ్చినవి అని ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. మిక్స్ బంగారం వస్తువులు 0.073 గ్రాములు వెండి ఆభరణములు 0.298 గ్రాములు, విదేశీ కరెన్సీ యుఎస్ఎ 10 డాలర్-1, యుఎస్ఎ 1 డాలర్-1 వచ్చాయి. హుండీ లెక్కింపునకు సహాయ కమిషనర్, కార్యనిర్వహనాధికారి, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు, 4వ పట్టణ పోలీస్ వారు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, ఆలయ సిబ్బంది, స్టేట్ బ్యాంకు విశ్రాంత సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. హుండీ లెక్కింపునకు పర్యవేక్షణ నిమిత్తం నెల్లూరు జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీనివాస్‌బాబు, శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం, పూడిపర్తి కార్యనిర్వాహణాధికారి ఎన్. శ్రీధర్ నాయుడు హాజరయ్యారు. హుండీల ద్వారా వచ్చిన మొత్తంను ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఏకె నగర్ బ్రాంచ్‌కు జమ చేయడం జరిగిందని సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్దన్ రెడ్డి తెలిపారు.

## కోటంరెడ్డిని సన్మానించిన సొసైటీ చైర్మన్




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ శనివారం కూడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు కోటంరెడ్డి ఉదయగిరిలో జరిగిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమానికి హాజరై తిరిగి వింజమూరుకు వచ్చారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ ఆయన కలిసి శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సంభాషించుకున్నారు. ఈ కార్యక్రమంలో దుత్తలూరు మాజీ జడ్పిటిసి సభ్యులు పాముల సుబ్బరాయుడు ఇతర సభ్యులు ఉన్నారు.

## ఆకట్టుకున్న వేషధారణలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** దేవీ శరన్న వరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక బాలాజీనగర్లో ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రతిమను శనివారం రాత్రి నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా అమ్మ వారిని విశేష అలంకరణ చేపట్టి వాహనం లో ప్రతిష్టించారు. అలాగే నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు వివిధ అలంకరణల్లో పూజలందుకున్న అమ్మవారి విగ్రహాలను వాహనాల్లో ప్రతిష్టించి పట్టణ పురవీధుల్లో గ్రామోత్సవం చేపట్టారు. భక్తులు అమ్మవారి వాహనం ముందు వారుకడవతో నీరు పోసి కాయాకర్పూరం అందజేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామోత్సవంలో నిర్వహించిన వివిధ వేషధారణలు అకట్టుకున్నాయి. అనంతరం అమ్మవారి ప్రతిమను నిమజ్జనం చేశారు.